www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER - II

సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచనలు:

1) ప్రశ్నపత్రంలో పార్టు – A, B అనే రెండు విభాగాలు ఉంటాయి.

2) పరీక్ష ప్రారంభంలోనే పార్టు – A తోపాటు పార్టు – B కూడా ఇస్తారు.

3) ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2 గం. 30 ని. సమయం ఉంటుంది.

4) పార్టు – B సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.

సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన (12 మార్కులు)**

**1.** కింది వాక్యాలను సంఘటనా క్రమంలోకి మార్చండి. $1 \times 4 = 4$

అ) చైత్రశుద్ధనవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.

ఆ) దివ్య పాయసాన్ని తన భార్యలకు పంచాడు దశరథుడు.

ఇ) సంవత్సరకాలం గడిచింది.

ఈ) దశమినాడు కైకేయికి భరతుడు; సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు.

**కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times 1 = 4$

ఆకసమ్మువోలె అవధులు లేనిది
హిమనగమ్ము కన్న ఎత్తుకలది
జలధికంటే లోతు కలది విజ్ఞానము
దివిని, భువిని కలుపు దివ్యశక్తి

ప్రశ్నలు:

**2.** అవధులు లేనిది ఏది?

**3.** జలధి కంటే లోతైంది ఏది?

**4.** 'దివి' అనే పదానికి వ్యతిరేక పదం పై పద్యంలో ఉంది. గ్రహించి రాయండి.

**5.** పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**కింది అపరిచిత గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

'కథలంటే యాడా ఉండవు. మన బతుకుల్లోనే ఉంటాయి. వాటిని పట్టుకుని రాస్తే అదిరిపోతాయి' అంటుంది 'గోళ్లు' కథలోని ఒక పాత్ర. ఆ కథలను కనుక్కోవడం రచయితకు తెలుసు. ఈ పుస్తకంలోని కథలన్నీ సమకాలీన సమాజంలో భిన్న పార్శ్వాలను ప్రతిబింబిస్తాయి. వేంపల్లి షరీఫ్ రాసిన 'టోపి జబ్బార్ కథల్లో' ప్రవాహంగా సాగే శైలి, కట్టిపడేసే కథనం అద్భుతంగా అనిపిస్తుంది.

ప్రశ్నలు:

**6.** కథలు కనుక్కోవడం ఎవరికి తెలుసు?

www.eenadupratibha.net

**7.** 'టోపి జబ్బార్' కథలు ఎవరు రాశారు?

**8.** 'టోపి జబ్బార్' కథల్లో శైలి, కథనం ఎలా ఉంటాయి?

**9.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**కింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **$4 \times \frac{1}{2} = 2$**

లక్కవరం,
9 – 9 – 2017.

ప్రియమిత్రురాలు వినీలకు,

నీ మిత్రురాలు హర్షిత రాయునది. ఉభయకుశలోపరి. మా తరగతి వారందరినీ విజయవాడ విజ్ఞాన యాత్రకు 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్' వారు తీసుకువెళ్లారు. మేము అక్కడ విక్టోరియా మ్యూజియం, నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం; గోదావరి, కృష్ణా నదుల సంగమాన్ని చూశాం. సాయంత్రం ప్రకాశం బ్యారేజీ, గాంధీ హాల్ చూశాం. గాంధీ కొండ మీద ఉన్న రైలు ఎక్కి విజయవాడ నగరం మొత్తం తిరిగాం. ఆ యాత్ర మాకు మంచి అనుభూతులను మిగిల్చింది. మీ తల్లిదండ్రులకు నా నమస్కారాలు. ఇంతే సంగతులు చిత్తగించవలెను.

| | |
|---|---|
| **చిరునామా** | ఇట్లు |
| మేకల నాగ వినీల | నీ మిత్రురాలు, |
| 10వ తరగతి, | కె. హర్షిత |
| కస్తూర్బా బాలికోన్నత పాఠశాల, | 10వ తరగతి, |
| శనివారపు పేట, | ఉన్నత పాఠశాల, |
| ఏలూరు, | లక్కవరం, |
| పశ్చిమ గోదావరి జిల్లా. | పశ్చిమ గోదావరి జిల్లా. |

ప్రశ్నలు:

**10.** విద్యార్థులను విజ్ఞాన యాత్రకు ఎవరు తీసుకెళ్లారు?

**11.** విద్యార్థులు ఏ పట్టణాన్ని సందర్శించారు?

**12.** లేఖ ఎవరు రాశారు?

**13.** పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**II.** **వ్యక్తీకరణ – సృజనాత్మకత (18 మార్కులు)**

**కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి** **$2 \times 2 = 4$**

**14.** దశరథుడి పాత్ర స్వభావం రాయండి.

**15.** 'అధర్మ పరాయణ అయిన తాటకను చంపితే దోషం రాదు' అని రాముడితో అన్న విశ్వామిత్రుడి మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**కింది ఉపవాచక వ్యాసరూప ప్రశ్నకు జవాబు రాయండి.** **$1 \times 4 = 4$**

**16.** శ్రీరామ జననం గురించి రాయండి.

**(లేదా)**

విశ్వామిత్రుడి యాగాన్ని శ్రీరాముడు ఎలా సంరక్షించాడో రాయండి.

www.eenadupratibha.net

**కింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** స్త్రీల పట్ల మన బాధ్యత, వారితో ఎలా ప్రవర్తించాలో తెలిసేలా అయిదు నినాదాలు రాయండి.

**(లేదా)**

మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని లేదా సన్నివేశాన్ని వర్ణించండి.

**18.** 'స్వచ్ఛ భారత్'లో అందరూ పాల్గొనమని కోరుతూ కరపత్రాన్ని రాయండి.

**(లేదా)**

మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రుడికి లేఖ రాయండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

సూచన: పార్టు – B కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే రాసి పార్టు – A కు జత చేయాలి.

$20 \times \frac{1}{2} = 10$

**19.** లోభము మోహమును బుట్టించును. (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

A) లోభం మోహాన్ని బుట్టించదు. B) లోభం మోహమును పుట్టించలేదు.

C) లోభం మోహాన్ని పుట్టిస్తుంది. D) లోభం మోహాన్ని పుట్టిస్తుందా?

**20.** ఎంతటి వైపరీత్యము సంభవించినది. (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

A) ఎంతటి వైపరీత్యము సంభవించలేదు. B) ఎంత వైపరీత్యము కలగలేదు.

C) ఎంత వైపరీత్యం సంభవించింది. D) ఎంత వైపరీత్యం సంభవించలేదు.

**21.** రైతులచేత కష్టఫలం తినబడుతుంది. (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) ( )

A) రైతులు కష్టఫలాన్ని తింటున్నారు. B) రైతులచేత కష్టఫలం తినబడటం లేదు.

C) రైతులు తమ కష్టఫలాన్ని తింటారు. D) రైతులు తమ కష్టఫలాన్ని తినరు.

**22.** అమరావతి శిల్పకళను ప్రపంచం అనుసరించింది. (కర్మణి వాక్యాన్ని గుర్తించండి.) ( )

A) అమరావతి చేత శిల్పకళ అనుసరించబడింది.

B) అమరావతి శిల్పకళ ప్రపంచం చేత అనుసరించబడింది.

C) ప్రపంచం అమరావతి శిల్పకళను అనుసరించింది.

D) ప్రపంచం వల్ల అమరావతి శిల్పకళ అనుసరించబడింది.

**23.** 'బాబూ ఇది వేపచెట్టు' అని అన్నాడు రచయిత. (పరోక్ష కథనాన్ని గుర్తించండి) ( )

A) 'బాబూ ఇది వేపచెట్టని అన్నాడు' రచయిత

B) బాబూ ఇదే వేపచెట్టు అని అన్నాడు రచయిత

C) బాబూ ఇది వేపచెట్టు కాదు అని అన్నాడు రచయిత

D) బాబూ ఇది వేపచెట్టని అన్నాడు రచయిత

**24.** కుప్ప పల్లాన్ని పడ్డదని కోటయ్య అన్నాడు. (ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి) ( )

A) 'కుప్ప పల్లాన్ని పడ్డది' అని కోటయ్య అన్నాడు.

B) 'కుప్ప పల్లాన్ని పడ్డదని కోటయ్య' అన్నాడు.

C) 'కుప్ప పల్లాన్ని పడలేదని కోటయ్య' అన్నాడు.

D) 'కుప్ప పల్లాన్ని పడుతుందని' కోటయ్య అన్నాడు

**25.** నేనీరోజు మరువలేను. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

A) నేనీరోజు మరువలేను. B) నేనీరోజు మరువగలను.

C) నేనీరోజు మరువగలనా? D) నేనీరోజు మరవబోతున్నాను.

**26.** 'మొగ్గలు బుగ్గలు నొక్కుకోలేదు'. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

A) మొగ్గలు బుగ్గలు నొక్కుకోవు.

B) మొగ్గలు బుగ్గల్ని నొక్కుకోబోతున్నాయి.

C) మొగ్గలు బుగ్గలు నొక్కుకున్నాయి.

D) మొగ్గలు బుగ్గలు నొక్కుకోవడంలేదు.

**27.** 'సమప్రాధాన్యం గల వాక్యాలు ఒకే వాక్యంగా ఏర్పడటం' (ఏ వాక్య లక్షణం) ( )

A) సామాన్య వాక్యం B) సంశ్లిష్ట వాక్యం

C) మహావాక్యం D) సంయుక్త వాక్యం

**28.** కిందివాటిలో సరైన సంశ్లిష్ట వాక్యాన్ని గుర్తించండి. ( )

A) సర్దారు తప్పును తెలుసుకొని, క్షమించమన్నాడు.

B) సర్దారు తప్పును తెలుసుకున్నాడు. క్షమించమన్నాడు.

C) సర్దారు తప్పును తెలుసుకోలేదు. క్షమించమనలేదు.

D) సర్దారు తప్పును తెలుసుకోలేదు. క్షమించమన్నాడు.

**29.** భూతకాల అసమాపక క్రియను ఏమని పిలుస్తారు? ( )

A) శత్రర్థం B) క్త్వార్థం C) చేదర్థం D) తుమున్నర్థకం

**30.** బాగా చదివితే మార్కులు వస్తాయి. (ఏ వాక్యమో గుర్తించండి) ( )

A) అనుమత్యర్థకం B) క్త్వార్థం C) చేదర్థం D) శత్రర్థం

**31.** కిందివాటిలో సరైన విధ్యర్థకాన్ని గుర్తించండి. ( )

A) భోజనం చేసే ముందు చేతులు కడుక్కోవద్దు.

B) భోజనం చేశాక చేతులు కడుక్కోవద్దు.

C) దయచేసి భోజనం చేసే ముందు చేతులు కడుక్కోరా?

D) భోజనం చేసే ముందు చేతులు కడుక్కోండి.

**32.** 'విరాట్ కోహ్లీ క్రికెట్ బాగా ఆడగలడు'. (ఏ వాక్యమో గుర్తించండి) ( )

A) విధ్యర్థక B) అనుమత్యర్థక C) నిషేధార్థక D) సామర్థ్యార్థక

**జాతీయాలను వివరించండి.**

**33.** పురిటిలోనే సంధి కొట్టడం .........................

**34.** ఉన్నదంతా ఊడ్చుకు పోవడం ....................

**35.** కడుపులు మాడ్చుకోవడం...........................

**కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

**36.** ముగ్గులు ......................

**37.** మిక్కుటము ........................

**38.** జీవనము చేయు ..........................

www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు – A

**I. అవగాహన – ప్రతి స్పందన**

**1. సంఘటనా క్రమం**

**అ) చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.**

**ఆ) దివ్య పాయసాన్ని తన భార్యలకు పంచాడు దశరథుడు.**

**ఇ) సంవత్సరకాలం గడిచింది.**

**ఈ) దశమినాడు కైకేయికి భరతుడు; సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు.**

జ: ఆ) దివ్య పాయసాన్ని తన భార్యలకు పంచాడు దశరథుడు.

ఇ) సంవత్సరకాలం గడిచింది.

అ) చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.

ఈ) దశమినాడు కైకేయికి భరతుడు; సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు.

★ **కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**ఆకసమ్మువోలె అవధులు లేనిది**
**హిమనగమ్ము కన్న ఎత్తుకలది**
**జలధికంటే లోతు కలది విజ్ఞానము**
**దివిని, భువిని కలుపు దివ్యశక్తి**

ప్రశ్నలు:

**2. అవధులు లేనిది ఏది?**

జ: అవధులు లేనిది ఆకాశం.

**3. జలధి కంటే లోతైంది ఏది?**

జ: జలధి కంటే లోతైంది విజ్ఞానం.

**4. 'దివి' అనే పదానికి వ్యతిరేక పదం పై పద్యంలో ఉంది. గ్రహించి రాయండి.**

జ: భువి

**5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.**

జ: దివిని, భువిని కలిపే దివ్య శక్తి ఏది?

★ **కింది అపరిచిత గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

'కథలంటే యాడా ఉండవు. మన బతుకుల్లోనే ఉంటాయి. వాటిని పట్టుకుని రాస్తే అదిరిపోతాయి' అంటుంది 'గోళ్లు' కథలోని ఒక పాత్ర. ఆ కథలను కనుక్కోవడం రచయితకు తెలుసు. ఈ పుస్తకంలోని కథలన్నీ సమకాలీన సమాజంలో భిన్న పార్శ్వాలను ప్రతిబింబిస్తాయి. వేంపల్లి షరీఫ్ రాసిన 'టోపి జబ్బార్ కథల్లో' ప్రవాహంగా సాగే శైలి, కట్టిపడేసే కథనం అద్భుతంగా అనిపిస్తుంది.

ప్రశ్నలు:

**6. కథలు కనుక్కోవడం ఎవరికి తెలుసు?**

జ: కథలు కనుక్కోవడం రచయితకు తెలుసు.

**7. టోపి జబ్బార్ కథలు ఎవరు రాశారు?**

జ: టోపి జబ్బార్ కథలను వేంపల్లి షరీఫ్ రాశారు.

**8. టోపి జబ్బార్ కథల్లో శైలి, కథనం ఎలా ఉంటాయి?**

జ: టోపి జబ్బార్ కథల్లో ప్రవాహంగా సాగే శైలి, కట్టిపడేసే కథనం ఉంటాయి.

**9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.**

జ: పుస్తకంలోని కథలు వేటిని ప్రతిబింబిస్తాయి?

**★ కింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

లక్కవరం,

9–9–2017.

ప్రియమిత్రురాలు వినీలకు,

నీ మిత్రురాలు హర్షిత రాయునది. ఉభయకుశలోపరి. మా తరగతి వారందరినీ విజయవాడ విజ్ఞాన యాత్రకు 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్' వారు తీసుకువెళ్లారు. మేము అక్కడ విక్టోరియా మ్యూజియం, నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం; గోదావరి, కృష్ణా నదుల సంగమాన్ని చూశాం. సాయంత్రం ప్రకాశం బ్యారేజీ, గాంధీ హాల్ చూశాం. గాంధీ కొండ మీద ఉన్న రైలు ఎక్కి విజయవాడ నగరం మొత్తం తిరిగాం. ఆ యాత్ర మాకు మంచి అనుభూతులను మిగిల్చింది. మీ తల్లిదండ్రులకు నా నమస్కారాలు. ఇంతే సంగతులు చిత్తగించవలెను.

ఇట్లు,

నీ మిత్రురాలు,

కె. హర్షిత

10వ తరగతి,

ఉన్నత పాఠశాల,

లక్కవరం,

పశ్చిమ గోదావరి జిల్లా.

**చిరునామా**

మేకల నాగ వినీల

10వ తరగతి,

కస్తూర్బా బాలికోన్నత పాఠశాల,

శనివారపు పేట,

ఏలూరు,

పశ్చిమ గోదావరి జిల్లా.

**10. విద్యార్థులను విజ్ఞాన యాత్రకు ఎవరు తీసుకెళ్లారు?**

జ: 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్' వారు విద్యార్థులను విజ్ఞాన యాత్రకు తీసుకువెళ్లారు.

**11. విద్యార్థులు ఏ పట్టణాన్ని సందర్శించారు?**

జ: విద్యార్థులు విజయవాడ పట్టణాన్ని సందర్శించారు.

**12. లేఖ ఎవరు రాశారు?**

జ: లేఖ కె. హర్షిత రాసింది.

**13. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.**

జ: హర్షిత ఎవరికి ఉత్తరం రాసింది?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**14. దశరథుడి పాత్ర స్వభావం రాయండి.**

జ: దశరథుడు అయోధ్యకు రాజు. సూర్యవంశానికి చెందినవాడు, మహావీరుడు. దేవతల పక్షాన రాక్షసులతో ఎన్నోసార్లు యుద్ధం చేశాడు. ధర్మపరాయణుడు. కైకేయి వరాలకు లొంగి రాముడిని అరణ్యవాసానికి పంపి తీవ్ర వ్యథ చెందిన ప్రభువు.

**15. 'అధర్మ పరాయణ అయిన తాటకను చంపితే దోషం రాదు' అని రాముడితో అన్న విశ్వామిత్రుడి మాటలను బట్టి మీరేం గ్రహించారు?**

జ: అధర్మ వర్తనురాలు, సాధు సజ్జనులను పీడించేది స్త్రీ అయినప్పటికీ సంహరించవచ్చని గ్రహించాను. తాటక స్త్రీ కదా! అని చంపడానికి రాముడు సంశయపడ్డాడని, అప్పుడు విశ్వామిత్రుడు ఆ సందేహాన్ని తీర్చగానే రాముడు తాటకను సంహరించాడని తెలుసుకున్నాను.

వ్యాసరూప ఉపవాచక ప్రశ్న

**16. శ్రీరామ జననం గురించి రాయండి.**

జ: **శ్రీరామ జననం:**

దశరథుడు కోసల దేశ రాజు. పుత్ర సంతానం లేనందు వల్ల ఋష్యశృంగ మహర్షి ఆధ్వర్యంలో అశ్వమేధ క్రతువును నిర్వహించాడు. తర్వాత పుత్ర ప్రాప్తి కోసం 'పుత్ర కామేష్ఠి' యాగాన్ని చేశాడు. యాగ హవిస్సులు అందుకోవడానికి బ్రహ్మాది దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు యాగశాలకు వచ్చారు. ఇంతలో యజ్ఞకుండం నుంచి గొప్ప తేజస్సుతో కూడిన ఒక దివ్య పురుషుడు చేతిలో బంగారు పాత్రతో ప్రత్యక్షమయ్యాడు. అందులో ఉన్న దివ్య పాయసాన్ని దశరథుడికి అందించాడు. ఆ పాయసం సంతానాన్ని ప్రసాదిస్తుందని తెలిపాడు. ఆ దివ్య పాయసాన్ని తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచాడు. సంవత్సర కాలం గడిచింది. చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు. దశమినాడు కైకేయికి భరతుడు; సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు. ఈ విధంగా శ్రీరామ జననం జరిగింది.

**(లేదా)**

ప్ర. **విశ్వామిత్రుడి యాగాన్ని శ్రీరాముడు ఎలా సంరక్షించాడో రాయండి.**

జ: **విశ్వామిత్రయాగ సంరక్షణ**

రామలక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు 'సిద్ధాశ్రమం' చేరుకున్నాడు. అదే అతడి యజ్ఞభూమి. రామలక్ష్మణులు వినయంగా చేతులు జోడించి గురువును యజ్ఞదీక్షను స్వీకరించమని ప్రార్థించారు. యజ్ఞదీక్షను స్వీకరించిన మరుసటిరోజే యజ్ఞాన్ని ఆరంభించాడు. ఆరు రోజుల పాటు జరిగే ఈ యజ్ఞంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు సూచించాడు. రామలక్ష్మణులు అత్యంత నిబద్ధతతో యజ్ఞాన్ని కాపాడుతున్నారు. ఆరో రోజు రాక్షసులైన మారీచ, సుబాహులు తమ అనుచరులతో వచ్చారు. యజ్ఞ వేదిక పరిసరాలు తడిసి ముద్దయ్యాయి. రాముడు 'శీతేషువు' అనే మానవాస్త్రాన్ని మారీచుడిపై ప్రయోగించాడు. దాని దెబ్బకు మారీచుడు నూరు యోజనాల దూరం ఎగిరి సముద్రంలో పడిపోయాడు. తర్వాత ఆగ్నేయాస్త్రంతో సుబాహుడిని సంహరించాడు. వాయు వ్యాస్త్రంతో మిగతా రాక్షసులను సంహరించాడు. రాక్షస బాధ తొలగి యజ్ఞం నిర్విఘ్నంగా జరిగింది. విశ్వామిత్రుడు సంతోషించాడు.

సృజనాత్మక ప్రశ్నలు

**17. స్త్రీల పట్ల మన బాధ్యత, వారితో ఎలా ప్రవర్తించాలో తెలిసేలా నినాదాలు రాయండి.**

జ: 1) ఇంటికి దీపం ఇల్లాలు.

2) స్త్రీలు భారతావని భాగ్య కల్పలతలు.

3) మాతా గురు తరా భూమే (తల్లి భూమి కంటే గొప్పది)

**(లేదా)**

ప్ర: **మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని లేదా సన్నివేశాన్ని వర్ణించండి.**

జ: నేను ఉదయిస్తున్న సూర్యుడిని, ప్రాతఃకాలాన్ని వర్ణిస్తున్నాను. ఉదయాన్నే లేలేత భానుడి కిరణాలు తాకి ప్రకృతి మేలుకొంటుంది. పక్షులు తమ గూళ్లను వదిలి ఆహారాన్వేషణ కోసం బయలుదేరుతాయి. పశువుల మందలు పొలాలకు వెళుతుంటాయి. రైతులు తమ హలాలను భుజాలపై కెత్తుకొని పొలాలకు వెళుతుంటారు. తరుణ కిరణుడి కాంతి తగలగానే చెట్లు ఆనందంతో ఊగుతుంటాయి. వాటి ఆకులపై పడిన కాంతి ప్రతిఫలిస్తుంటుంది. లేత అరుణ కాంతిలో ఉన్న సూర్యబింబం ఎంతో అందంగా ఉంటుంది.

**18.** 'స్వచ్ఛ భారత్'లో అందరూ పాల్గొనమని కోరుతూ కరపత్రాన్ని రాయండి.

జ: స్వచ్ఛ భారత్ కరపత్రం

చదవండి ఆలోచించండి పాల్గొనండి

స్వచ్ఛ భారత్‌లో పాల్గొనండి

పరిశుభ్రత ఉన్నచోటే భగవంతుడు నివసిస్తాడని మహాత్మా గాంధీ అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు, మన గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే దేశం ఆరోగ్యంగా, సుభిక్షింగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ 2014, అక్టోబరు 2న స్వచ్ఛ భారత్‌ను ప్రవేశ పెట్టారు. దానికి ఆలంబనగా మన రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర అమలవుతుంది. దీనిలో పాల్గొంటే గృహం, పరిసరాలు, గ్రామం వ్యాధి రహిత ప్రదేశాలుగా, పరిశుభ్ర నిలయాలుగా మారతాయి. కాబట్టి ప్రజలారా! దయచేసి స్వచ్ఛ భారత్‌లో పాల్గొనండి. కాలుష్య రహిత, వ్యాధి రహిత దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దుదాం! బాపూజీ ఆశయాలను నిజం చేద్దాం!

విజయవాడ ఇట్లు

9 – 09 – 2017 కార్తిక్

**(లేదా)**

**ప్ర: మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రుడికి లేఖ రాయండి.**

జ: ప్రకృతి దృశ్యం వర్ణన

ఏలూరు,

9–9–2017.

ప్రియమైన మిత్రుడు రమేష్‌కు,

నీ మిత్రుడు సురేష్ రాయునది. ఉభయకుశలోపరి. నేను బాగానే చదువుతున్నాను. నీవు బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. నేను మొన్న వేసవి సెలవుల్లో మా అమ్మమ్మ గారి గ్రామం అమ్మపాలెం వెళ్లాను. అక్కడి మనుషులు అందరూ కలసిమెలసి కష్టసుఖాల్లో పరస్పరం పాలుపంచుకోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. నేటి సమాజంలో పల్లెటూళ్లలో మాత్రమే విలువలు కనిపిస్తున్నాయి. కుల, మత రహితంగా అందరూ పిన్ని, బాబాయ్ అనే వరుసలతో పిలుచుకుంటున్నారు. పచ్చని పంట పొలాలు, పిల్ల కాలువలు, మానవ సంబంధాలు నన్ను కట్టిపడేశాయి. నేను మళ్లీ సెలవులకు అక్కడికి వెళతాను. మీ తల్లిదండ్రులకు నా నమస్కారాలు.

**చిరునామా** ఇట్లు

ఎన్. రమేష్ నీ మిత్రుడు

10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. సురేష్

జంగారెడ్డి గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా. 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

ఏలూరు

## పార్టు – B

19-C; 20-C; 21-A; 22-B; 23-D; 24-A; 25-B; 26-C; 27 -D; 28-A; 29-B; 30-C; 31-D; 32-D.

**జాతీయాలు**

**33.** పురిటి రోజుల్లోనే బిడ్డ మరణించడం లేదా పనిమొదలు పెట్టగానే అడ్డంకి ఏర్పడటం.

**34.** ఏం మిగులకుండా తీసుకుపోవడం లేదా పూర్తిగా నాశనమవడం.

**35.** పస్తులుండటం.

**సొంతవాక్యాలు**

**36.** అరకులోయ అందాలు చూసి మేమంతా ముగ్ధులమయ్యాం.

**37.** ఈ వర్షాకాలంలో వానలు మిక్కుటంగా కురిశాయి.

**38.** రుషులు ఆశ్రమాల్లో జీవనం చేస్తున్నారు.

**రచయిత: కొంపల్లి లీలాకుమార్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net